మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## మీ సమస్యలన్నీ తీరుస్తా..

**హనుమాన్ చెరువు తండా వాసులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 08 ప్రభాతవార్త :** దశల వారిగా మహబూబ్‌నగర్ ప్రజల ప్రతి సమస్యను తీరుస్తానని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం 16వ వార్డు పరిధిలోని హనుమాన్ చెరువు తండా లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా స్థానిక తండావాసులు మంత్రితో మాట్లాడేందుకు ఆయన కాన్వాయ్‌ను ఆపారు. స్థానికులను చూసిన వెంటనే కాన్వాయ్ ఆపి వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. ఒకప్పుడు రూ. 200లు ఉన్న పింఛన్ తెలంగాణ ఏర్పడిన తర్వాత రూ. 2000లు దాటిందని, తాగునీటి సమస్యలు తీరాయని స్థానికులు మంత్రికి తెలిపారు. అయితే అసంపూర్తిగా ఉన్న దేవాలయం నిర్మాణం పూర్తి చేయడంతో పాటు అంగన్‌వాడి స్కూలు నిర్మించేందుకు సాయం అందించాలని మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి తక్షణమే నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత ప్రారంభోత్సవానికి మళ్లీ ఇక్కడికి వస్తానని వారికి హామీ ఇచ్చారు. మంత్రి సత్వరమే స్పందించడంతో తండావాసులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో చిన్న సమస్య కూడా లేకుండా చేస్తానని, నిరంతరం పట్టణం, నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూనే ఉంటానని మంత్రి వెల్లడించారు. కౌన్సిలర్ మోతిలాల్, మాజీ కౌన్సిలర్ శరత్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి చిన్నారెడ్డి..



టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 08 ప్రభాతవార్త:** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో గురువారం మండల కేంద్రంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్ నేతలు టపాకాయలు కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజం నింపుతున్నారని అన్నారు. హిమాచల్‌ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపుతుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడాన్ని సమీక్షించుకుంటామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ సా లాంటి నేతల కుటిల రాజకీయాలతో గుజరాత్‌లో బీజేపీ పార్టీ గెలిచిందని అన్నారు. అనంతరం డా.నరేందర్ బాబు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు గంజాయి రమేష్, ఎంపీటీసీ విజయలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.నరేందర్, శరభంద, దేవన్న యాదవ్, ప్రతాప్, అజీమ్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి...

**-ఎంపీ పోతుగంటి రాములు**




నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీ పోతుగంటి రాములు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల పరిధిలోని గుండూర్ గ్రామంలో నిర్మిస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపడుతున్న పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పేర్కొన్నారు. గురువారం గుండూర్ గ్రామంలో చేపడుతున్న నిర్మాణ పనులను ఎంపీ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని, మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చి నూతనూత్సాహాన్ని నింపుతుందన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థులు చదువులో రాణించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా చదువును కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

## లౌకిక పాలనకు నిదర్శనం కేసీఆర్..!

**ఎవరు ఊహించని విధంగా యాదాద్రి నిర్మాణం**

**అర్చకులకు అండగా ధూప, దీప నైవేద్యం పథకం**

**స్వరాష్ట్రంలో మన్యంకొండకు మహర్దశ**

**ధర్మశాల ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**



పూజలు నిర్వహిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు08 ప్రభాతవార్త :** కులమతాలకతీతంగా అన్ని మతాలకు ప్రాధాన్యం ఇస్తూ నిజమైన లౌకిక పాలన సాగిస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ శ్రీకృష్ణథియేటర్ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో నూతనంగా నిర్మించిన గోపురం, శిఖరం, ముఖద్వారం, కలశ ప్రతిష్ట, గణపతి, నవగ్రహ పున: ప్రతిష్ట, ధర్మశాల ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరై మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు కులం, మతం పేరిట ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని, కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం కులమతాలకతీతంగా ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నదన్నారు. లౌకిక పాలనకు నిజమైన రూపం కెసిఆర్ అని ఆయన కొనియాడారు. సకల సౌకర్యాలతో ఎవరు ఊహించని స్థాయిలో యాదాద్రి దేవాలయం పునర్నిర్మాణం చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సీఎం కెసిఆర్ అనేక యాగాలు, హోమాలు చేస్తున్నారని అన్నారు. సమైక్య పాలనలో ఏ మాత్రం పట్టించుకోని మన్యంకొండ దేవాలయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎలాంటి గొడవలు, విద్వేషాలు లేకుండా చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. ఎంతో కష్టపడి మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు. దూప,దీప నైవేద్య పథకం ద్వార అర్చకులకు వేతనాలు అందించడమే కాకుండా బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేసి అండగా ఉంటున్నామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, టిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ సభ్యులతో మంత్రి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు

## రహదారుల విస్తరణ..

- రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితులను అవకాశం మేరకు ఆదుకుంటాం..
- వాసవీ కన్యకాపరమేశ్వర ఆలయానికి ప్రభుత్వం నుండి రూ.20లక్షలు మంజూరు..
- సొంతంగా రూ.5లక్షలు ప్రకటించి..రూ.1లక్ష అందజేత..
- ఆర్యవైశ్యులతో కలిసి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి దంపతులు.

2లో



కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు

## మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి**

**కల్వకుర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన మన ఊరు - మన బడి - మన బస్తీ మన బడి కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో మన ఊరు మన బడి కార్యక్రమ అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మన బడి కింద మొదటి విడతలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌళిక సదుపాయాలు కల్పించి ప్రైవేటు స్కూల్‌కు దీటుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులు మార్చి చివరి వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు ప్రతి మండలంలో 2 పాఠశాలలను మోడల్ స్కూల్‌గా ఎంచుకొని సకల సౌకర్యాలతో డిసెంబర్ చివరి కల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకోవడానికి సిద్ధం చేయాలని సూచించారు. కొత్త ఫర్నిచర్ సైతం పంపించడం జరుగుతుందని, పాఠశాలల్లో పెయింటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించి సుందరంగా పెయింటింగ్ వేయించాలన్నారు. సోలార్ ఫ్యాన్‌లు సైతం మొదటి విడతలో 500 పైచిలుకు పాఠశాలలకు పంపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాబోయే 5 నెలలకు 130 కోట్ల నిధులు విడుదల చేస్తున్నామని, అట్టి నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో మొదటి విడతలో చేపట్టిన 290 ప్రభుత్వ పాఠశాలలకు గాను 188 పాఠశాలలు రూ.30లక్షల కన్న తక్కువ బడ్జెట్ పరిధిలో ఉన్నాయని, వాటిలో ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేయాలన్నారు. వాటన్నింటిని గడువు లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండలం నుంచి 2 పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్ది ప్రారంభోత్సవానికి డిసెంబర్ చివరి లోపు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. 30 లక్షల కన్న ఎక్కువ అంచనా వ్యయం ఉన్న 56 పాఠశాలల్లో కొన్నింటికి టెండర్ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటికి స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరి వాకాటి కరుణ, విద్యాశాఖ కమీషనర్ దేవసేన, అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఈఓ గోవింద రాజులు, ఈఈ.పీ.ఆర్ దామోదర్‌రావు, ఎంఈఓలు, ఎఫ్ఎల్ఎన్ ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్




విడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, అధికారులు



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**గద్వాల రూరల్,డిసెంబరు 08 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు గురువారం కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు మనబడి పాఠశాల అభివృద్ధి పనులపై హైద్రాబాద్ నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి ఆరుణ, సంచాలకులు దేవసేన తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి వచ్చిన ప్రతిష్టాత్మకమైన మన ఊరు మనబడి కార్యక్రమం అని అన్నారు. నిధులకు కొరత లేదని, పాఠశాలలో నాణ్యమైన పనులు చేపట్టి క్రీడా ప్రాంగణంతో పాటు పాఠశాలను అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఉండి తీరాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత గ్రామ పంచాయతీ బాధ్యత తీసుకుని ఎలా చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశారు. పనులు పూర్తయిన వాటి బిల్లులు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మన ఊరు మనబడి ప్రణాళిక అభివృద్ధి పనుల ప్రగతిని వివరిస్తూ జిల్లాలో మొదటి విడతగా 12 మండలాలలో 161 పాఠశాలలను తీసుకోవడం జరిగిందని, మండలానికి రెండు చొప్పున పాఠశాలలు మోడల్గా చేపట్టిపనులు చేయించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శరవేగంగా పనులు జరుగుతున్న పాఠశాలల్లో పనులు పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. నిర్దేశించిన పనులు నిర్ణీత వ్యవధిలోగా డిసెంబర్ మాసంతానికి పూర్తి చేస్తామని అన్నారు. మన ఊరు మనబడి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి పాఠశాలను తప్పనిసరిగా పర్యవేక్షిస్తామన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం ఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టిన పనులు కూడా ఈ నెలాఖరు వరకు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెయింటింగ్స్‌తో పాటు అన్ని పనులుపూర్తి చేయాలన్నారు. పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు స్థలం గుర్తించాలని, గ్రీనరీతో పాటు పెయింటింగ్ పూర్తి చేయాలని అన్నారు. విడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దిన్, సెక్టోరియల్ అధికారి ఎస్తేరు, పిఆర్ఈఈ శివశంకర్, రవిందర్, ఎంఎన్ఓలు పాల్గొన్నారు.



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

### నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 08 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలని, అందంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. గురువారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ వసతుల సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి ఆమె మన ఊరు మనబడి కార్యక్రమం అభివృద్ధి పనులపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జిల్లా అదనపు కలెక్టర్‌లు,జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆర్అండ్‌బి, - మిగతా2లో..

- **రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి**
- **ఆర్టీసి బస్సుల ఏర్పాటు**
- **తరలివస్తున్న వేలాది భక్తులు**
- **భక్తులతో కిక్కిరిసిపోతున్న చిన్నరాజమూర్**

## వైభవంగా అంజయేయస్వామి ప్రభోత్సవం..!

**దేవరకద్ర,డిసెంబరు 08 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారికి ప్రభోత్సవ పూజా కార్యక్రమాన్నిఅంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవానికి ఓ రోజు ముందు ఈ ప్రభోత్సవాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర ప్రభోత్సవం కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ నెల 5 నుండి స్వామి వారి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో వైభవపేతంగా ప్రతి రోజు పలు పూజా కార్య క్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి ఉత్సవవిగ్రహాన్ని గరుడవాహనంపై దేవస్థానం చుట్టూ ఊరేగించారు. పురోహితుల వేధమంత్రాలు,సన్నాయివాయిద్యాలు,భక్తుల హరినిమశ్చరణల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. అనంతరం స్వామి వారిని ప్రభవాహనం పై ఊరేగించారు. దేవస్తానం ఆవరణలో వేదమంత్రోశ్చరనల మధ్య ఆ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ప్రభోత్సవానికి వివిద ప్రాంతాలనుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రభ వాహనాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. ప్రభోత్సవం అనంతరం స్వామి వారిని మళ్లీ గరుడవాహనం పై దేవస్థానంలోకి స్వామి వారిని తీసుకెళ్ళి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. అలాగే గరుడవాహనసేవతో పాటు మహాఅలంకరణ,తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో కన్నులపండువలా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ - మిగతా2లో..



దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లో స్వామి వారి ప్రభోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



అలంకరణలో స్వామివారి మూల విగ్రహం

## ప్రీ మెట్రిక్, పోస్ట్ స్కారల్‌షిప్‌లు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలి..

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 08 ప్రభాతవార్త:** ప్రీ మెట్రిక్, పోస్ట్ స్కాలర్ షిప్‌లు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ నూతన, రెన్యువల్ ఉపకార వేతనాలపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే ఎస్‌టీ,ఎస్సీ, బీసీ మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు మంజూరు చేయుటకు ఆన్‌లైన్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి, జనవరి 31వ తేదీలోపు పూర్తి చేయాలని ఆమె సూచించారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటర్ నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. రెడ్‌క్రాస్ కు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి బంగారు పతకం సాధించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అధికారిని నుషిత, డీఈఓ రవీందర్, అనిల్, డీఐఈఓ జాకీర్, మైనార్టీ అధికాఇని కాళి క్రాంతి, ఆయా కళాశాలల ప్రిన్సిపల్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

## పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**ఏర్పాట్లపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్**



**నారాయణపేట,డిసెంబరు 08 ప్రభాతవార్త :** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అదేవిధంగా మక్తల్ మున్సిపల్ ఛైర్మన్ పావని మల్లికార్జున్ తమ కార్యాలయం నుండి పట్టువస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. దర్శించుకున్న అనంతరం జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆలయ అధికారులను భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించారని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్వామివారి దర్శనానికి వచ్చేటటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకార్యలు కల్పించాలని అన్నారు. మరీ ముఖ్యంగా క్యూ పద్దతి పాటించే విధంగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోలీస్ అధికారులు అవసరాలకు ఖచ్చితంగా కో ఆర్డినేషన్ కావాలని అన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..

**అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 08 ప్రభాతవార్త :** ఆయా మున్సిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. గురువారం ఆయన కొత్త కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మున్సిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని జంక్షన్ల అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్లాటర్ హౌస్, కళాభారతితో పాటు, సివిల్ వర్క్స్‌ను వేగవంతం చేయాలని చెప్పారు. మెప్మా కార్యకలాపాలు, కోర్టు కేసులపై సమీక్ష నిర్వహించారు. భూత్పూర్,బడేపల్లి మున్సిపాలిటీలలో చేపట్టిన పనులపై కూడా సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాల్సిం దిగా ఆదేశించారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, బాదేపల్లి మున్సిపల్ కమిషనర్లు ప్రదీప్‌కుమార్, నూరుల్ నజీబ్, మహ్మద్ షేక్, ఇంజనీర్లు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## సీఎం సహాయనిధి చెక్కును లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి



**కెటిదొడ్డి,డిసెంబరు 08 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని మైలగడ్డ గ్రామానికి చెందిన లబ్దిదారులకు జనార్ధన్ తండ్రి వెంకట్రాములుకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బూరెడ్డిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి చేతులమీదుగా చికిత్స నిమిత్తం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కెటిఆర్ యువసేన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సెక్రెటరీ కృష్ణకుమార్‌రెడ్డి, తెరాస సీనియర్ నాయకులు చక్రదర్‌రావు, కురుమన్న, సిసల్ పాషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ జాతరలో భక్తులకు తాగునీటి వితరణ



**నారాయణపేట,డిసెంబరు 08 ప్రభాతవార్త :** పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కీలకమైన రథోత్సవం సందర్భంగా తరలివచ్చిన అశేష జనవాహిని కోసం ఉచితంగా తాగునీటి సౌకర్యం కల్పించారు పట్టణానికి చెందిన సుమన్‌గౌడ్, పవన్‌గౌడ్ సోదరులు. రాంలీలా మైదానం వదద సంగంబండ రోడ్‌లో ప్రతిఏటా తేరు రోజున ఉచితంగా తాగునీరు అందించి భక్తులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి కీ.శే. బెలగోల సురేందర్‌గౌడ్ పేరిట ప్రతి మంగళవారం స్వామి వారికి పండ్లు, జాతర రోజు నీటి పంపిణీ, గోశాల కు 50 వేలు వితరణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు వారి సేవలను కొనియాడారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి..

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతి..**



**వనపర్తి టౌన్,డిసెంబర్ 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైం స్వీపర్లు రూ.1623, రూ.4వేలు తీసుకుంటున్న స్వీపర్ల సమస్యలపై హైదరాబాద్ మంత్రుల నివాస మందిరంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకర్‌రావు ను కలిసి పార్ట్ టైం స్వీపర్ల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. పార్ట్ టైం స్వీపర్ల సమస్యలను మంత్రి కి వివరించారు. అదే విధంగా హిమాయత్‌నగర్ లో కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందివ్వడం జరిగింది. పీఆర్‌సీ ఏరియర్స్‌తో పాటు జీఓ ఎంఎస్ నెంబర్ 64, జీఓ ఎంఎస్ నెంబర్ 75, జీఓ నెంబర్ 253 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పానుగంటి నాగన్న , పార్ట్ టైం స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంజా కనకయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగటి జానకమ్మ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## వైభవంగా అంజయేయస్వామి ప్రభోత్సవం..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

**రథోత్సవానికి ఊర్పాట్లు పూర్తి..**



చిన్నరాజమూర్‌లో స్వామివారి గరుడవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి సన్నిధిలో ఉత్సవాల 5వ గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. దీనికి గాను స్వామివారి రథానికి రంగులు వేసి ముస్తాబుచేశారు.దీనికి గాను దేవస్థానం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన ఈ పవిత్ర కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు. ఈ సందర్భంగా స్వామి వారిని రథంపై అశేష జనావళి తిలకిస్తుండగా ఊరేగిస్తారు. అలాగే మహాఅలంకరణ,గజవాహనసేవ, పంచామృతాభిషేకం,వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అంతేగాకుండా తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దేవస్తానాన్ని వివిద రంగురంగుల బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

**ఆర్టీసి ఏర్పాట్లు..**

చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి రతోత్సవాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ దేవరకద్ర ను ఒడి చిన్నరాజమూర్‌కు ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం ప్రతి ఏడాది జాతరకు ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడుపుతుంది. వివిద ప్రాంతాలనుండి భక్తులు బస్సులు,ట్రాక్టర్లు,ఎద్దుల బండ్లు,వివిద వాహనాలలో చిన్నరాజమూర్‌కు అధికసంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో భక్తులతో కిటకిటలాడుతుంది. ఎక్కడ చూసిన భక్తులే కనిపిస్తున్నారు.

## ఎదురెదురుగా రెండు బస్సులు ఢీ..

**మహ్మదాబాద్,డిసెంబరు 08 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల కేంద్రంలోని పెట్రోల్‌బంక్ పక్కన రెండు ఎదురెదురుగా బస్సులు ఢీకొన్న ఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పరిగి నుండి మహబూబ్‌నగర్‌కు వెళ్తున్న బస్సు మహబూబ్‌నగర్ నుండి తాండూర్‌కు వెళ్తున్న బస్సు కారును తప్పించబోయి ఢీకొన్నట్లు తెలిపారు. బస్సులో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. బస్సు అద్దాలు పగిలాయి. డ్రైవర్‌కు బస్సులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# దేవరకద్రలో వైభవంగా అంజన్న రథోత్సవం

**దేవరకద్ర,డిసెంబరు 08 ప్రభాతవార్త:** దేవరకద్రలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను పట్టణప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్సవాలలో భాగంగా ఈ పవిత్ర ప్రధాన ఘట్టమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూలవిగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించి రథ ంపై పట్టణ పురవీధుల గూండా ఊరేగించారు. పురోహితుల వేధమంత్రాలు,సన్నాయివాయిద్యాలు,భక్తుల హరినిమశ్మరణల మద్య ఈ రథం ముందుకు కదిలింది. పట్టణంలోని వివిధ కూడళ్ళ వద్ద భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. అనంతరం మళ్లీ స్వామి వారిని దేవస్థానంలోకి తీసుకవచ్చి పూజలు నిర్వహించారు. దేవస్థానంలో వేదమంత్రోశ్చరనల మద్య ఆ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి రథోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సర్వాంగ సుంధరంగా అలంకరించారు. దీంతో అలంకరణలో

- ముగిసిన ఆంజనేయస్వామి ఉత్సవాలు
- అలంకరణలో స్వామివారి దర్శనం
- ఆకట్టుకొన్న సాంస్కృతిక కార్యక్రమాలు



అలంకరణలో స్వామివారి ఉత్సవ విగ్రహం



దేవరద్రలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని కూడ రకరకాలపూలు,వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి అలంకరించారు. అలాగే స్వామి వారికి పూజారులు శ్రీనివాసచారి,ప్రాణేశ్‌చారి,సంజీవచారిల అధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి వివిధ పూజలు నిర్వహించారు.

**ఆకట్టుకొన్న చిడుతల భజన..**

దేవరకద్రలో బుధవారం రాత్రి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన చిడుతల భజన కార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకొంది. అలాగే వివిధ సంస్కృతికా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో దేవస్థానం ప్రాంతంలో ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## వసతుల కల్పనలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..

### దేవాలయం ముందు దుర్వాసన

**నారాయణపేట,డిసెంబరు 08 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయ జాతర మహోత్సవంలో పెద్ద ఎత్తున రాష్ట్ర, అంతరాష్ట్రాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారికి నైవేద్యం సమర్పిస్తారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు దేవాలయ ప్రాంగణం ఆవరణలో పరిసర ప్రాంతాలలో స్వామివారికి భక్ష్యాలను స్వయంగా తయారు చేసి నైవేద్యాన్ని స్వామివారికి జ్యోతుల ద్వారా తీసుకువెళ్లి పెద్ద ఎత్తున గండ జ్యోతులను వెలిగించి తమ కోరికలను తీర్చాలని స్వామివారికి పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకున్నారు. ఇంత పవిత్రమైన దేవాలయ పరిసరాల్లో మరమ్మతులు చేయాల్సిన మక్తల్ మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు అక్కడక్కడ మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరీముఖ్యంగా ఆంజనేయస్వామి దేవాలయం ముందు భాగంగా అంతర్జాతీయ రహదారి పక్కన డ్రైనేజీ తీయకుండా కనీసం అక్కడ బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లలేదు. దీంతో దుర్వాసన వెదజల్లి దేవాలయానికి వెళ్లే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కనీసం దుర్వాసన వెదజల్లకుండా పై కప్పును ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.



మురుగు కాల్వ ఆలయం ముందు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతూ భక్తులు ఇబ్బది పడుతున్న దృశ్యం



స్వామివారికి దాసంగాలు, నైవేద్యాలు చేస్తున్న భక్తులు



స్వామివారికి దాసంగాలు, నైవేద్యాలు చేస్తున్న భక్తులు

## స్వయంకృషితో ఎదగాలి: పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

**మహ్మదాబాద్,డిసెంబరు 08 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల పరిధిలోని దేశాయపల్లి గేట్‌లో గురువారం మధుర ఫ్యామిలీ రెస్టారెంట్, హోటల్‌ను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండి ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలన్నారు. ఎవరిపై ఆధారపడకుండా స్వయంకృషితో సంకల్ప బలంతో ఎదగాలని కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనే నానుడిని నిజం చేయాలనే సంకల్పం ఉంటే ఏ రంగంలో అయినా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. వాణిజ్య, వ్యాపార రంగాలపై యువత ముందడుగు వేయాలన్నారు. యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైన ఆధారపడకుండా ప్రైవేట్ రంగంపై శ్రద్ధ పెట్టాలని వ్యాపారాలలో అధిక లాభాలు ఆర్జించవచ్చని ఈ విధంగా వ్యక్తులు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి, దేశాయిపల్లి సర్పంచ్ రఘు, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హోటల్, రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## హామీ మేరకు రహదారుల విస్తరణ చేపడుతున్నాం..

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 08 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో భవిష్యత్ అవసరాల మేరకు రోడ్ల విస్తరణ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి చేపడుతున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాత వ్యవసాయ మార్కెట్ యార్డు లోని లక్ష్మీ గణపతి ఆలయం పక్కన గల ఖాళీ స్థలంలో ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాధి లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దంపతులు కన్యకాపమేశ్వరి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా గత పాలకులు వనపర్తిలో రహదారుల విస్తరణ కోసం ఇచ్చిన హామీలు కేవలం హామీలకే పరిమితం అయ్యావని మంత్రి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కావడంతో భౌగోళికంగా పట్టం వేగంగా విస్తరిస్తుందని ఉమ్మడి జిల్లాలోనే మిగతా పట్టణాలకు వనపర్తి కి ఎంతో తేడా ఉందని వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో వనపర్తి ముందజలో ఉంటుందని అన్నారు. రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాదితులకు ప్రభుత్వం తరుపున ఏ అవకాశం ఉన్నా వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లు కేటాయిస్తామని అన్నారు. రహదారుల విస్తరణకు సహకరిస్తున్న ప్రజలందరికి తమ ఇళ్లను కోల్పోయి రహదారుల విస్తరణకు మార్గం సుగమమం చేసిన వారందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పాన్‌గల్, చిట్యాల, పెబ్బేరు, కొత్తకోట, గోపాల్‌పేట వైపు వెళ్లే రహదారుల విస్తరణకారణంగా బాదితులు ఎక్కువ మంది ఉన్నారని వారిని కూడా ఆదుకుంటామని మంత్రి తెలిపారు. కన్యకపారమేశ్వరి ఆలయానికి ప్రభుత్వం నుండి రూ.20లక్షలు మంజూరు చేయిస్తానని తన స్వంతంగా ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తానని ప్రకటించిన మంత్రి గురువారం భూమి పూజ చేసేకంటే ముందే రూ.1లక్ష మొదటి విడతగా ఆర్యవైశ్య సంఘం నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్రనాయకులు గణేష్ గుప్త, మారం బాలీశ్వరయ్య, పొట్టి యాదగిరి, పట్టణ, జిల్లా నాయకులు పొట్టు యాదగిరి, దేవరాజు, గోనూరు రమేష్, రామకృష్ణ, దాచ శివుడు, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి తన స్వంతంగా రూ.1లక్షను మొదటి విడతగా ఆర్యవైశ్య సంఘం నేతలకు అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

**మొదటి పేజీ తరువాయి భాగం...**

పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో ఆమె విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నిధుల కొరత లేదని, పాఠశాలలో నాణ్యమైన పనులు చేపట్టి అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. అనంతరం సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా 183 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రూ. 30 లక్షల పనుల కోసం 140 పాఠశాలలను, 30 లక్షల రూపాయలకు పైగా ఖర్చయ్యే పనుల కోసం 55పాఠశాలలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలకు ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని సూచించారు. విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఎంఈఓలు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,డిసెంబరు 08 ప్రభాతవార్త :** కెటిదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, తెరాస పార్టీ నాయకులు బజారి, రాము, అలీ, యుగంధర్‌గౌడ్, సురేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయంతో కార్యకర్తల హర్షం..

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్**



**లింగాల,డిసెంబరు 08 ప్రభాతవార్త :** దేశంలో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీపై కాంగ్రెస్‌పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్‌రాథోడ్ అన్నారు. గురువారం సాయంత్రం హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా లింగాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ బిజెపిపార్టీకి గట్టి పోటీనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ఎన్నికల్లో కొన్ని పార్టీలు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చడం ద్వారా తక్కువ మెజార్టీతో గెలిచిందన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, దస్తగిరి, జనార్ధన్, ముక్తార్, అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలి : జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

నారాయణపేట,డిసెంబరు 08 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని నైపుణ్య శిక్షణ కేంద్రంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజిపి) పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. సదస్సులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యువత వ్యాపార వేత్తలుగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే యువత ఎక్కువగా ఉన్నదేశం భారతదేశం అన్నారు. పీఎంఈజిపి పథకానికి 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని, స్వయం ఉపాధి కోసం 59 కోర్సులు ఉన్నాయని 30 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణపొందిన వారికి వారి నైపుణ్యం మేరకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పొందిన వారికి రుణాలు అందించడం జరుగుతుందని తద్వారా సొంతంగా చిన్నచిన్న యూనిట్లు పెట్టుకుని లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుటకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు భారత ప్రభుత్వం వారిచే అమలు చేయబడుతున్న పీఎంఈజిపి ఆగస్టు 2008లో




సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రారంభించబడిందన్నారు. 18 సంవత్సరాలు వయసు నిండిన వారు అర్హులని, ఆదాయ పరిమితిలేదని, ఒక కుటుంబం నుంచి ఒక వ్యక్తి మాత్రమే ఆర్థిక సాయం పొందుటకు అర్హులని తెలిపారు. సేవా రంగంలో ఐదు లక్షలు పైబడిన ప్రాజెక్టుల స్థాపనకు అభ్యర్థులు కనీస చదువు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో సంబంధించిన సమాచారాన్ని పీఎంఈజిపి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన పత్రాలను ఆధార్ కార్డు,పాన్‌కార్డు, అవసరమైన పాత్రలను అప్‌లోడ్ చేయాలన్నారు. రెండు,మూడు గ్రామ పంచాయతీలకు కలిపి ఒక టెంట్‌హౌస్ పెట్టుకోవచ్చు. పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకానికి స్కీమ్ వర్తిస్తుందన్నారు. ముఖ్యంగా మహిళలు మగ్గం వర్క్, బ్యూటీషియన్ పెట్టుకుని లాభాలు పొందవచ్చున్నారు. మహిళా సంఘాలకు మంజూరైన రుణాలను చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది. ఈ స్కీం కింద ప్రాజెక్టు ఖర్చులో 25 శాతం నుంచి 35 శాతం వరకు లబ్దిదారులు ప్రభుత్వం నుంచి రాయితీగా పొందుతారన్నారు. ఎలాంటి సమాచారం అవసరమున్నా స్వయంగా సంబంధిత కార్యాలయానికి వెళ్లి సమాచారాన్ని తీసుకోవచ్చున్నారు. అవగాహన సదస్సు ప్రారంభం కంటే ముందు బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధి చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు.కార్యక్రమంలో జిఎం ఇందాస్ట్రియాల్ బాబు, జిల్లా అధికారులు జ్యోతి, వెంకటేశ్వర్లు, గోపాల్, విజయ్‌కుమార్, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ ముందంజ

- ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం వంట నూనెల వినియోగానికి అత్యధిక డిమాండ్
- ఆయిల్ ఫామ్ నూనె ఉత్పత్తుల్లో హృదయంపై ఎలాంటి దుష్ప్రభావం చూపించదు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**శ్రీరంగాపురం,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబలాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు పర్వత రెడ్డి సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. తదనంతరం గ్రామానికి చెందిన ఆనంద రెడ్డి అనే రైతు నాలుగు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేస్తున్న రైతులతో ముచ్చటించి అభినందించారు. మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా వంటనూనె దిగుబడి ఇచ్చే బహువార్షిక పంటలలో ఆయిల్ ఫామ్ ప్రధానమైనదని అన్నారు.ఆయిల్‌పామ్‌ను అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రదానంగా వంట కోసం ఉపయోగిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వంటనూనెల వినియోగంలో భారతదేశం వంట నూనెల వినియోగంలో 60% గా ఉంది. ఫామ్ ఆయిల్ కేవలం వంట నూనె గానే కాకుండా ఆహార ఉత్పత్తులు, డిటర్జెంట్లు, సౌందర్య సాధనాల తయారికి కొంత వరకు జీవ ఇంధనంగా కూడా ఉపయోగపడుతుందని, మన దేశం ప్రతి సంవత్సరం మలేషియా, ఇండోనేషియా నుండి సుమారు 9-10మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి పామాయిల్ ను విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చిం,ఇ దిగుమతి చేస్తోంది. ముడి చమురు తరువాత ఇది రెండవ అత్యధిక దిగుమతి అని అన్నారు. ఆయిల్‌పామ్ పంట సగటు ఉత్పావకత మిగతా నూనె పంటల కంటే ఎక్కువగా ఉండడం వలన మార్కెట్లో పామాయిల్ తక్కువ ధరకు లభ్యమవడమే కాకుండా పోషక విలువలలో కూడా మిగతా నూనెల కంటే ఏమాత్రం తీసిపోకుండా ఉంది. ఐసీఎంఆర్ జాతీయ పోషక సంస్థ(ఎన్ఐఎన్) వారి అధ్యయనం ప్రకారం ఇతర నూనెల మాదిరిగానే పామ్ ఆయిల్ కూడా హృదయంపై ఎలాంటి దుష్ప్రభావాలు చూపలేదు. ఈనూనె ఎక్కువ కాలం నిలువ ఉండడం వలన అధిక ఉష్ణోగ్రతలో కూడా రసాయనిక మార్పులు జరగకుండా నాణ్యత స్థిరంగా ఉంటుంది, అందువలన కూడా ఈ నూనెకు ఆహార ఉత్పత్తుల పరిశ్రమలో ప్రదాన్యత దక్కింది. దేశంలో మొత్తం పామ్ ఆయిల్ వినియోగంలో 72% వరకు ఆహార సంబందిత పరిశ్రమలలో వినియోగిస్తుండగా, మిగిలిన 28% వరకు సౌందర్య ఉత్పత్తులు, ఔషదాలు, జీవ ఇంధనమున్నగు వాటి తయారీలో వాడుతున్నారు. తెలంగాణలో ఆయిల్ ఫామ్ ప్రస్తుతం 68,179 ఎకరాలలో సాగు చేయబోతోంది. రాష్ట్రంలో ముడి పామాయిల్ ఉత్పత్తి సాలినా 45వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కాగా మన రాష్ట్ర జనాభాకు 3.66లక్షల టన్నుల పామ్ ఆయిల్ అవసరం. 2020 వరకు కొత్తగూడెం, ఖమ్మం, నల్గొం, సూర్యపేట జిల్లాల్లో మాత్రమే నీటి వసతి కింద ఆయిల్ పామ్ సాగు చేయబడుతోంది. మన రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే ఈ జిల్లాల్లో రైతులు విజయవంతంగా ఆయిల్ పామ్ సాగు చేస్తూ సాలినా ఎకరానికి 10-12టన్నుల గెలల దిగుబడి సాధిస్తున్నారు. దేశంలోనే అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కంటే మన రాష్ట్రంలోనే నూనె రికవరీ శాతం ఎక్కువ అని అన్నారు. వరికి ప్రత్యామ్మాయ పంటగా ఆయిల్ పామ్ సాగుకు అధిక అవకాశాలున్నాయి. ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో 4ఎకరాలు ఆయిల్ పామ్ పంటను సాగు చేయవచ్చు. అంతేకాకుండా మరే ఇతర పంటలకు లేని విధంగా ప్రభుత్వం చే నిర్ణయించబడిన ధర ప్రకారం కంపెనీల చేగెలలు కొనబడి పక్షం రోజులకొకసారి డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యే అవకాశం ఆయిల్ పామ్ పంటకు మాత్రమే ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డ నాటి నుండి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ద తీసుకొని పెద్దఎత్తున సాగునీటి ప్రాజెక్టుకులను నిర్మించడం, చెరువుల పునరుద్దరణ వలన సాగునీటి లభ్యత పెరగడమే కాకుండా భూగర్భ జలాలు కూడా అభివృద్ధి చెందాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజులరాజవర్ధన్ రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గౌడ నాయక్, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులుగౌని బుచ్చారెడ్డి, పెబ్బేరు సింగిల్ విండో చైర్మెన్ కోదండరాం రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కురుమయ్య, మహేష్ గౌడ్, బక్కన్న, జలీల్, ఉమ్మడి మండల తెరాస నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలి

## -నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్8, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను అనునిత్యం పర్యవేక్షణ చేయాలని డీఈఓ గోవిందరాజులు ఆదేశించారు. గురువారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విధ్యాధికారులతో జూమ్ బీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందాలంటే స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పర్యవేక్షణను పెంచాలని ఆదేశించారు. విద్యార్థుల సామర్థ్యాల పెంపుకై అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమం పకడ్బందిగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపైననే ఉందన్నారు. జిల్లాలో మన ఊరు -మన బడి కార్యక్రమం ద్వారా మొదటి విడతలో ఎంపిక చేసిన 290 పాఠశాలల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయని, ఈ మాసంలోనే పెయింటింగ్ పని కూడా ప్రారంభం కానుందని, పనుల వేగవంతానికి పాఠశాలల పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యమైన పనులు జరిగేలా సంబంధిత పాఠశాల యాజ మాన్య కమిటీ ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకొని పాఠశాలలో చేపట్టే పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. అదే విధంగా రానున్న 10వ తరగతి పరీక్షలకే ఉన్నత పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం కొనసా గుతున్న ప్రత్యేక తరగతులపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అన్ని పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యాన్ని సాధించేందుకు జిల్లా కలెక్టర్ ఇది వరకే ఆదేశాలు జారీ చేశారన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమయానికి పాఠశాలకు హాజరు కాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలకు మండల జిల్లా కార్యాలయాలకు సిఫారసు చేయాలన్నారు.



# బీడీ కార్మికులకు జీవనోభృతి ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రగతిశీల బీడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు సామేలు

**అమరచింత,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం జీవనోభృది ఇవ్వాలని ప్రగతిశీల బీడీ వర్క ర్ జిల్లా అధ్యక్షులు సామేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో బీడీ కార్మికులు ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘంగా తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. బీడీ కార్మికులకు పీఎఫ్‌కు సంబంధం లేకుండా బీడీ కార్మికులకు పెన్షన్ఇవ్వాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన ఫ్యాక్టరీ యజమానులను డిమాండ్ చేశారు. అలాగే ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో 10న స్వర్ణోత్సవ సభను నిర్వహిస్తున్నామని ఈ సభకు ఉమ్మడి జిల్లా నుండి వేలాదిమంది బీడీ కార్మికులు పాల్గొనాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల బీడీవర్కర్స్ జిల్లా కార్యదర్శి సి.రాజు, నీలమ్మ,రోజమ్మ,భాగ్యమ్మ,రాజముని,లక్ష్మీ,సుధాకర్,వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన మంత్రి



**ఖిల్లాఘణపురం,డిసెంబర్8 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నరేందర్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాక శ్రీలత నూతన గృహప్రవేశ శుభకార్యంకి గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని సర్పంచ్ వెంకటరమణకు సూచించారు.అనంతరం గృహప్రవేశం కార్యక్రమంలోపాల్గొని పూజలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యానాయక్, పీఎసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ క్యామ రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, సర్పంచులు డా.వెంకటరమణ, పద్మశ్రీ బాలేశ్వర రెడ్డి, పీనా నాయక్, ఎంపీటీసీ శ్రీవాణి వెంకటేష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**కెటిదొడ్డి,డిసెంబరు 8 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని మైలగడ్డ గ్రామానికి చెందిన లబ్దిదారులకు రాజు మాస్టర్ నరెందర్ సీఎం సహాయనిధి చెక్కు రూ. 52 వేలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతులమీదుగా చికిత్స నిమిత్తం అందజేశారు.కార్యక్రమంలో కెటిదొడ్డి మండల సర్పంచ్‌లు, సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు,గద్వాల మండలపార్టీ అధ్యక్షుడు రాముడు,తెరాస నాయకులు చంద్రశేఖర్, శేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నరాజమూర్‌లో టీఆర్ఎస్ నేతల పూజలు



**దేవరకద్ర,డిసెంబరు 8 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం టీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి హన్మేష్‌చారి వారికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశిర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండభాస్కర్‌రెడ్డి, బండహన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల దరఖాస్తుల పరిశీలనపై తలమునకలైన అధికారులు


కొత్త ఓటర్లుగా నమోదైన దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

**ఇటిక్యాల,డిసెంబరు 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 49 పోలింగ్ బూతుల పరిధిలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటరు నమోదు కోసం గత నెలలో 27,28తేదీలలో అలాగే డిసెంబర్ నెలలో 3,4 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు దరఖాస్తులను ఆహ్వానించారు. అంతేకాక ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతి ద్వారా 680కి పైగా దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్,జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎన్నికల కమిషన్‌కు పంపేందుకు గురువారం 8వతేదీ చివరి తేదీ కావడంతో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు బిఎల్ఓల ద్వారా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను వారి పుట్టిన తేదీ, చిరునామా, ఆధార్‌కార్డు, చదువుకున్న సర్టిఫికెట్ల ద్వారా అర్హులైన వారిని గుర్తిస్తూ కొత్త ఓటరు నమోదుకు బిఎల్ఓల సంతకాల ఆధారంగా తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు అనిత, శోభారాణి, కంప్యూటర్ ఆపరేటర్ చారి, విఆర్ఎల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా కొత్త ఓటరు నమోదు దరఖాస్తులను పరిశీలించారు. అన్ని సక్రమంగా ఉన్న దరఖాస్తులను కంప్యూటర్ ఆన్‌లైన్‌లో పొందుపరిచేపనిలో తలమునకలయ్యారు. 49 పోలింగ్ బూతులలో చనిపోయిన వారినికూడా తొలగించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# ఘనంగా పడమటి ఆంజనేయస్వామి రథోత్సవం


స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తజన సందోహం

**నారాయణపేట,డిసెంబరు 8 ప్రభాతవార్త:** మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా,కన్నుల పండువగా భక్తుల శ్రీరామ శరణు ఘోషతో గురువారం సాయంత్రం 6గం.లకు ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు పాల్గొనగా యువతీ, యువకులు రథోత్సవాన్ని తిలకించడానికి తరలివచ్చారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సుచరిత దంపతులు సైతం రథోత్సవం ప్రారంభం నుండి ఉత్సవ విగ్రహం గర్భాలయంకు చేరేంత వరకు అనుసరించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఉదయం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాల్చేటి పావని, వైస్ ఛైర్మన్ బాయికాటి అచల, పాలకమండలి స్వామివారికి పట్టు వస్రాలు సమర్పించారు. నారాయణపేట జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజమ్మ దంపతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మక్తల్ మండల అధ్యక్షురాలు వనజమ్మ, తహసిల్దార్, అన్ని విభాగాల మండలాధికారులు స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈరథోత్సవంలో కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు స్వామి ఉత్సవ విగ్రహాన్నిపల్లకిలో ఉంచి పట్టణంలో ఉన్న గోదాఆంజనే యస్వామి దేవాలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం మహారథంపై పడమటి అంజన్నఉత్సవ విగ్రహాన్ని పాదాలమందిరంవరకు రథాన్ని యువకులుపోటీపడి లాగారు. కార్యక్రమంలో అచలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

## ●తహసీల్దార్ సంధ్య


వెల్టూరులో ఇంటింటికి తిరిగి ఓటరు నమోదు పై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సంధ్య

**పెద్దమందడి,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో కల్పించడానికి ఇంటింటికి తిరిగి ఇంటిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేయించుకోవాలని ఇంటి యజమానులకు తహసిల్దార్ సంధ్య సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంధ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేయించుకోవాలని అన్నారు. ఓటు ఒక ఆయుధం లాంటిదని ప్రతి ఒక్కరు అర్హత కలిగిన వారు గ్రామాలలో బీఎల్ దగ్గ ఓటరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో బీఎల్ఓ అంగన్వాడీ టీచర్ల దగ్గర నమోదు చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలోఆర్ఐ తిరుపతయ్య, బీఎల్ఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



**వనపర్తి రాజీవ్ చౌక్,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు మన ప్రియతమ నేత మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి, పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.జి.చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు టపాకాయలు కల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచినందుకు మాజీ మంత్రి డా.చిన్నారెడ్డి హిమాచల్ ప్రదేశ్ గెలుపు రాహుల్ గాంధీ గెలుపని అన్నారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర మొదలైనాక హిమాచల్ ప్రదేశ్‌లో మార్పు మొదలైందని అలాగే తెలంగాణలో రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని కార్యకర్తలు భయపడవలసిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని ఘణపూర్ మండలంలో సంబరాలలో పాల్గొని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ నాయకులు చీర్ల జనార్ధన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా భాస్కర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులుజాన్ మన్నెంకొండ, దిలీప్, మసికొండ గంధంలక్ష్మయ్య, కృష్ణ నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

# వైభవంగా కల్యాణ మహోత్సవం


స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

**దేవరకద్ర,డిసెంబరు8 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతినెల పౌర్ణమిరోజు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగం గానే ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాల మధ్య అమ్మవారి మంగళసూత్ర ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్లీ గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అళహరి మధుసూదనకుమార్, ఈఓ పురెందర్‌కుమార్,ప్రధాన పూజారులురాజేష్, నరసింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానందచారిలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# పదరలో మైదానం ఏర్పాటు చేయాలి

**పదర,డిసెంబరు 8 ప్రభాతవార్త:** పదరలో మైదానం ఏర్పాటు చేయాలని ఉమామహేశ్వరం దేవాలయ డైరెక్టర్ జబ్బు పెద్దిరాజు యాదవ్ కోరారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో యువకులకు మైదానం లేక చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారని వారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక మండల కేంద్రంపై దృష్టిపెట్టి మండల అభివృద్ధి కొరకై పాటుపడాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలోని బస్టాండ్, ఇంటర్మీడియట్ కాలేజీలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని ఒక ఎకరంలో మైదానం ఏర్పాటుచేసి యువకుల కోరికను తీర్చాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజును కోరారు.

# శ్రీశ్రీపాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికి బంగారం వితరణ


స్వామివారికి బంగారం అందజేస్తున్న దాతలు

**కెటిదొడ్డి,డిసెంబరు 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికి బంగారు కిరీటం చేయుటకు కెటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందన చంద్రయ్య, గోవిందు తులంబంగారం, గద్వాలకు చెందిన నలుమ మంజుల సత్యనారాయణ యాదవ్‌లు రెండు తులాలబంగారం, పాగుంట గ్రామానికి చెందిన గోవిందమ్మ భర్త సిద్దప్ప అరతులం బంగారం, గట్టు గ్రామానికి చెందిన కుర్వ భరద్వాజ్ అరతులం బంగారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా గురువారం దేవాలయంలో దాతలందరికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులకు అందజేయగా వారందరిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు శేషిరెడ్డి,వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి,గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక


రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు

**ఇటిక్యాల,డిసెంబరు 8 ప్రభాతవార్త:** ఈనెల 9 నుండి 12వ తేదీ వరకు గోదావరిఖని,కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ పురుషుల విభాగంలో క్రీడలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన పదిమంది విద్యార్థులను క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపిక చేసినట్లు ఇటిక్యాల గురుకుల పాఠశాల పీఈటీ, రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జాయింట్ సెక్రెటరీ భాస్కర్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిబాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కాగావారిని ఇటిక్యాల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులువిద్యార్థులను అభినందించారు. క్రీడా పోటీల్లో అలంపూర్,అచ్చంపేట, మన్ననూరు, వనపర్తి తదితర గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ భాస్కర్‌గౌడ్ తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న టిఆర్ఎస్ యువనేత సభ్యులు

**రాజాపూర్,డిసెంబరు 8 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని చొక్కంపేట గ్రామానికి చెందిన బోయ వెంకటమ్మ (70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించాడు.ఈ విషయాన్ని టిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డికి తెలియజేయడం జరిగింది. మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయాన్ని ప్రకటించడం జరిగింది. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని యువసేన నాయకుల ద్వారాఅందించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, వార్డు మెంబర్ బోయరాజు, బోయ వీరస్వామి, కుమ్మరి రాజు,యాదయ్య, వీరస్వామి,మమత, చెన్నయ్య, చెన్నమ్మ, గ్రామస్తులు, యువసేన నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతల సంబరాలు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అత్యధిక మెజార్టీ సాధించినందుకు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ పార్టీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలతో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు. తెలంగాణ ప్రజాక్షేత్రంలో టీఆర్ఎస్ పార్టీకి బంగపాటు తప్పదని అభివర్ణించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోపినాయక్, ఆశన్న,శివశంకర్, గోపాల్‌రెడ్డి, శ్రీను, ఈదమ్మ,రాంచందర్,శాంతయ్య, శ్రీనివాస్‌రెడ్డి,బాలబ్రహ్మం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచు చంద్రకళ

**కొత్తకోట,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊరగట్టు తాండలో సీసీ రోడ్డు పనులకు గురువారం సర్పంచు చంద్రకళ భూమి పూజ నిర్వహించారు. ఎస్‌డీఎఫ్ నిధులు నుండి రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. గత కొంత కాలంగా ఆ తాండాలో అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తాండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, శివమ్మ, చంద్రునాయక్, సూర్య నాయక్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతల ఆర్థిక సహకారం



**దేవరకద్ర,డిసెంబరు 8 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పెద్దరాజమూర్‌లో గురువారం నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి గ్రామ భక్తులు ఆర్థికసహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భూనేటి రవీందర్‌రెడ్డి,ఎర్రోళ్ళ కృష్ణయ్య, బాలరాజు, రాజారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,చాకలి బుగ్గన్న,కుమ్మరి శంకర్‌లు ఎకరాకు రూ.2వేల చొప్పున మొత్తం రూ.55 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దీంతో వారిని ఆలయకమిటీ సభ్యులు అభినందించారు.

## ప్రయాణీకులకు అనుగుణంగా బస్సులు నడిపించండి

**ఉప్పునుంతల,డిసెంబరు 8 ప్రభాతవార్త :** రోడ్డుమార్గం ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆర్టీసి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు హామీలు ఇస్తున్నప్పటికి కల్వకుర్తి, అచ్చంపేట డిఎంలు పంతాలకు పోయి ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటన చోటు చేసుకుంది. ఇటీవల అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసి బస్సులు ఉప్పునుంతల,కంసాన్‌పల్లి, చింతపల్లి మీదుగా కల్వకుర్తి వరకు బస్సు సౌకర్యం కల్పిస్తూ రెండు నెలల పాటు నడిపించి ప్రజల్లో నమ్మకం కలిగించే సమయంలోనే అర్థాంతరంగా రద్దు చేస్తూ కల్వకుర్తి డిపోకు చెందిన బస్సులు నడిపిస్తున్నప్పటికి ప్రయాణీకులకు అనుగుణంగా నడిపించకపోవడంతో ఆర్టీసి అధికారులపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. అచ్చంపేట నుండి ఉప్పునుంతల, కంసాన్‌పల్లి, చింతపల్లి మీదుగా భాగ్యనగరానికి వెళ్లడానికి ఉదయం వేళల్లో భాగ్యనగరం నుండి కల్వకుర్తి నుంచి చింతపల్లి మీదుగా కంసాన్‌పల్లి, ఉప్పునుంతల మీదుగాఅచ్చంపేటకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. అచ్చంపేట నుండి ఉదయం 6 గం.ల తర్వాత బస్సు సౌకర్యం కల్పించకుండా 8 గం.ల తర్వాత ఉండడంతో అచ్చంపేటకు వెళ్లి హైద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తుందని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు డిపోలకు చెందిన ఆర్టీసి ఉద్యోగులు చేస్తున్న పనితీరు పట్ల వంగూరు, ఉప్పునుంతల మండలాల ప్రజలు, ప్రయాణీకులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్టీసి ఎండికి ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇప్పటికైనా ఆర్ఎం ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రయాణీకులకు అనుగుణంగా రెండు డిపోల మేనేజర్ల సమన్వయంతో ప్రజలకనుగుణంగా బస్సు సర్వీసులు నడపించాలని, ప్రయాణీకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రెండు డిపోల ముందు పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ప్రయాణీకులు, విద్యార్థులు తెలిపారు.

## 2023వ సంవత్సరం ఆయిల్‌పామ్ సాగు రైతు డైరీను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గద్వాల రూరల్,డిసెంబరు 8 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారులు సహకార సమాఖ్య ఆయిల్‌పామ్ సాగు జిల్లా హార్టికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో 2023వ నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే హార్టికల్చర్ జిల్లా అధికారి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు డైరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,జిల్లా హార్టికల్చర్ అధికారి ఎండి అక్బర్ అలీ, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**కల్వకుర్తి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎంపీ పోతుగంటి రాములు నిధులు రూ.5లక్షలచే నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఎంపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డును నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని నాగమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా జీడిపల్లి గ్రామ సర్పంచ్ తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్ సర్పంచ్ ఇంటికి వెళ్లి సర్పంచ్‌ను అమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్, జీడిపల్లి గ్రామ సర్పంచ్, టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదయ్యగౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri P.Prudhvi Reddy S/o P.Raghunath Reddy, aged about 28 years, Occ: Business, R/o H.No.23-2-39GF, Swetcha Nivas, Almasguda, K.V.Ranga Reddy District. Is intending to purchase Agriculture land admeasuring Ac.4.17gts, comprising of Ac.0.06 gts In Sy.No.511/Ye1/2/1, comprising of Ac.0.39 gts, In Sy.No.511/Ye belonging to Owner No.1, comprising of Ac.1.04 gts, In Sy.No.511/Ye4/1 belonging to Owner No.2, comprising of Ac.0.14 gts, In Sy.No.511/I/1, comprising of Ac.0.30gts, In Sy.No.511/I/2 belonging to Owner No.3, comprising of Ac.1.04 gts In Sy.No.511/O(Vo) belonging to Owner No.4, situated at Veldanda Village, Veldanda Revenue Mandal, Nagarkurnool District from its present owners and possessors **1) Gouni Venkatesh goud S/o Balayya, 2) Gouni Mahesh S/o Bala Swami 3) Gouni Shiva S/o Krishnayya 4) Gouni Bala Krishna S/o Balraj Goud,** all are R/o Veldanda Village, Veldanda Revenue Mandal,Nagarkurnool District. In case anybody has got any objection to the above sale transaction or any claim of whatever nature over any of the above mentioned properties, they may contact me with their objections or claim if any with supporting documents within Seven (7) days from the date of publication of this Notice. Otherwise, my client will proceed with the sale transaction treating the said plot is free from third party claims. Any objections or claims made thereafter shall not be binding on my client.

**P. VENKATESH GOUD**
Advocate
Plot No.20, Raji Reddy Nagar,
Hasthinapuram,
Hyderabad - 500070
**Cell: 95420 61116**

## భక్తులకు అన్నదానం

**దేవరకద్ర,డిసెంబరు 8 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ఉత్సవాలలో భాగంగా ఈ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పూజారి సంజీవ చారి అధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానికులు కొండ వెంకటేశ్వర్‌రెడ్డి,కొండ హన్మంతురెడ్డి,కొండ నాగిరెడ్డిల అధ్వర్యంలో ఈ అన్నదానం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండ ప్రశాంత్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంతరెడ్డి,వెంకటేశ్,లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

**కొండ ప్రశాంత్‌రెడ్డికి ఘనసన్మానం..**

దేవరకద్రలో గురువారం స్థానిక నాయకుడు కొండ ప్రశాంత్‌రెడ్డికి హమాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,వాకిటి అంజనేయులు,పడమటి మహేశ్,టిఎం.వెంకటేశ్,పిట్టల శ్రీనివాసులు,నట్టలి కృష్ణయ్యలతో పాటు పట్టణ యువకులు పాల్గొన్నారు.



దేవరకద్రలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# సమాజంలో లింగ వివక్ష చూపరాదు

- అంతర్జాతీయ మహిళల హింస, వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా సంక్షేమ అధికారిని పుష్పలత





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారిని పుష్పలత, హాజరైన అధికారులు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** నవంబర్ 25 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళల హింస, వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని పుష్పలత ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాహింసకు, వివక్ష నిర్మూలనపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు 15రోజుల పాటు అంతర్జాతీయ మహిళా హింసాకు వ్యతిరేక పక్షోత్సవాలు నిర్వహిస్తున్న ఆమె తెలిపారు. మహిళల వెట్టి చాకిరి వ్యవస్థను రూపుమాపాలని ఎలాంటి పరిస్థితులు ఎదురైన ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె అన్నారు. పిల్లల పెంపకంలో క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ధైర్యంగా నిలబడి పోరాటం చేసిన స్త్రీ మూర్తులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మగవారితో సమానంగా స్త్రీలకు గౌరవం అందేలా మగ పిల్లలను తయారు పెంచాలని అన్నారు. మహిళలు వేధింపులకు, హింసకు గురైన ప్పుడు ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, షీటీమ్ ద్వారా రక్షణ పొంది సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. వేధింపులు జరిగిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. మహిళా ఎస్సై ఆధ్వర్యంలో మహిళలకు వచ్చే వేధింపులు హింసపై విచారణ జరిపి న్యాయం చేస్తారని ఆయన తెలిపారు. వనపర్తిలో సఖి కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నదని ఆయన తెలిపారు. మహిళలు చాలా శక్తివంతులని ఆయన అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని, అలా వినని పక్షంలో కౌన్సిలింగ్ ఇప్పించాలని, సరైన మార్గంలో నడిచినప్పుడే భావి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. లింగ వివక్ష చూపరాదని ఆయన అన్నారు. చాలా స్ఫూర్తితో అవగాహనతో మాట్లాడిన కార్తిక అనే 6వ తరగతి చదివే బాలికను ఆయన అభినందించారు. సఖి కేంద్రం ద్వారా 1324కేసులు నమోదుకాగా4, 1139 కేసులు పరిష్కారమయ్యాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరిస్తున్న సఖి కేంద్రం నిర్వాహకులను, డీడబ్ల్యూఓ పుష్పలత, చెన్నమ్మ థామస్‌లను ఆయనఅభినందించారు.సీడబ్ల్యూసీ చైర్మెన్ అలివేలమ్మ మాట్లాడుతూ మహిళలపై, చిన్నారులతపై అఘాయిత్యాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్, సీడబ్ల్యూసీ అలివేలమ్మ, చెన్నమ్మ, థామస్, డీఎంహెచ్ఓ రవిశంకర్, సఖి నిర్వాకులు సఖి కేంద్రం సిబ్బంది,మహిళాఅధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమ అమలుపై నిర్లక్ష్యంపై వహిస్తే చర్యలు తప్పవు

**-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** చదువులో వెనుకబడిన పిల్లలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం లేదని, అందువల్ల తొలిమెట్టు కార్యక్రమంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 5వ తరగతి లోపు విద్యార్థులకు తెలుగు చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేతలు వంటి ప్రాథమిక విద్యాభ్యాసానికై చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి, ఎంఈఓలు, ఎఫ్.ఎల్.ఎన్ ప్రధానోపాధ్యాయులతో తొలిమెట్టు కార్యక్రమంపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి 45 నిముషాలు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడానికి సమయం కేటాయించడం జరిగిందని కానీ కొంత మంది ఉపాధ్యాయులు ఆ సమయాన్ని ఉపయోగించుకోవడం లేదన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు సరిగ్గాపాఠశాలకు సైతం హాజరు కావడం లేదని, ఇట్టి విషయాన్ని గమనించడం జరిగిందన్నారు. మరికొన్ని చోట్ల విద్యార్థులు రావడం లేదని వదిలి పెడుతున్నారన్నారు. ఇది ఏ మాత్రం అమోదయోగ్యం కాదని తీరు మార్చకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు కాని ఎఫ్.ఎల్.ఎన్‌లకు, ఏ.ఈలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఈఓను ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఈఓగోవిందరాజులు, ఎంఈఓలు, ఎఫ్.ఎల్.ఎన్‌లు ఉన్నారు.

## రైతులకు సకాలంలో డబ్బు చెల్లించాలి

**- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు అనంతరం రైతులకు 48 గంటల్లోనే డబ్బులు చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు రైతుల డబ్బుల చెల్లింపులపై సివిల్ సప్లై, మార్కెటింగ్, సహకార ఐకేపీ, మెప్మా, వ్యవసాయ, సీపీఎస్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో 100శాతం కొనుగోలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలు ఐకేపీ, 4 మెప్మా కేంద్రాలు, 199 పీఏసీఎస్ కేంద్రాల ఆధీనంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు వరి కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేసి సకాలంలో వరి కొనుగోలు చేసి రైతులకు డబ్బులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని అలాట్ చేసిన మిల్లులకే పంపించాలన్నారు. అలాట్మెంట్ విషయంలో నిబంధనలను అతిక్రమించడానికి వీలు లేదన్నారు. ఒక్కో మిల్లుకు మిల్లు సామర్థ్యాన్ని బట్టి రోజుకు 25క్వింటాళ్ల నుంచి 1లక్ష క్వింటాళ్ల వరకు అందించాలన్నారు. రైతులకు గన్నీ బ్యాగుల పంపిణీ చేసి పంపిణీ చేసిన గన్నీ బ్యాగులపై పర్యవేక్షణ చేయాలన్నారు. పంపిణీ చేసిన గన్నీ బ్యాగులనే రైతులు వినియోగించేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా సివిల్‌సప్లై అధికారి మోహన్ బాబు, జిల్లా కోఆప్‌రేటివ్ అధికారి పత్యనాయక్, పీడీ టీఆర్డీఏ నర్సింగరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, డీఎం సివిల్ సప్లై బాలరాజు, వ్యవసాయాధికారి శివ ఉన్నారు.

## కంటి వెలుగు బృందాలకు నియామక పత్రాల పంపిణీ





పారామెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలందించేందుకు రూపుదిద్దుకున్న కంటి వెలుగు మొదటి దశలో ఎంతో విజయవంతం అయిందని జనవరి 18 నుంచి రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం కోసం ఎంపికైన 45 మంది పారా మెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్లకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. కంటి వెలుగు ద్వారా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో 45 బృందాలు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. కంటి వెలుగు బృందాలు చక్కగా పని చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. శశికాంత్, జిల్లా మలేరియా అధికారి డా. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





మహాయజ్ఞంలో పాల్గొన్న ఆంజనేయస్వాములు

పదర,డిసెంబరు 8 ప్రభాతవార్త : పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో డిసెంబర్ 4 నుండి ప్రారంభమైన హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం బ్రహ్మోత్సవాలు నేటితో ముగిశాయి. గురువారం ఉదయం గవంతర పూజలు, స్వామివారికి 108 కలశాలతో మహా కుంబాభిషేకం నిర్వహించడం జరిగిందని శ్రీపబ్బతి ఆంజనేయస్వామి ఆలయ కమిటి చైర్మన్ డా. విష్ణుమూర్తి, కార్యనిర్వహణాధికారి రంగాచారి తెలిపారు. ఈ ఉత్సవాలకు ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కుటుంబ సమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్సవాలలో హనుమాన్ దీక్ష చేపట్టిన హనుమాన్ స్వాములు బంధువులు లక్షకుపైగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, భక్తులకు ఆలయ కమిటి చైర్మన్ డా. విష్ణుమూర్తి, ఆలయ కార్యనిర్వహణ అధికారి రంగాచారి కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ డా. విష్ణుమూర్తి, ఆలయ కార్యనిర్వహణాధికారి రంగాచారి,ప్రధాన అర్చకులు వీరయ్యశాస్త్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆల

**కొత్తకోట,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గురువారం సాయంత్రం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని దళితుల కోసం దళితబంధు పథకం దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే దళితబంధు పథకం తీసుకొచ్చారన్నారు.వారు కొత్తయూనిట్లను ఎంచుకొని కుటుంబాలను బాగు చేసుకోవాలని అన్నారు.రూ.5లక్షలతో నిర్మి స్తున్న కమ్యూనిటీ హాల్‌నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయా లని అన్నారు. అనంతరం టీఆర్ఎస్ కార్యకర్త చెన్‌రాయుడు గాయపడడంతో ఎమ్మెల్యే ఆల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారి ప్రశాంత్, మహిబూబ్, బాలకృష్ణ,అలీం,రాజు, వెంకటన్న గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ చెన్నకేశవస్వామి రథోత్సవం



**పెద్దమందడి,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గత మూడు రోజుల నుండి శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, స్వామి కళ్యాణోత్సవం ముగించుకొని గురువారం శ్రీశ్రీశ్రీ బూనీల సామెత చెన్నకేశవ స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవానికి గజమాల అలంకరణ నిర్వహించి ఘనంగా రథోత్సవం నిర్వహించినట్లు చెన్నకేశవస్వామి గుడి నిర్వాహకులు మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సత్యారెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొనే విజయవంతంఅయినట్లు వారు తెలిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నేతల సంబరాలు



**అమరచింత,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంకగాంధీ నాయకత్వంలో హిమాచల్ ప్రదేశ్ లో బీజేపీ నిఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చినందుకు వనపర్తి అమరచింత మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు ఎస్.ఎమ్ అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్యామ్ కుమార్, శక్తి యాప్ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షులు హను మంతు నాయక్, పట్టణఉపాధ్యక్షులు ప్రకాశం, మండల నాయకులు తౌఫిక్,యాదగిరి, కుర్వ రఘు,సైమన్, ఆశు, తిరుపతి, సీతా నాయక, సుధాకర్, సవరన్న,కుమార్,చిన్న ఖదీర్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల సంబరాలు

**వనపర్తి టౌన్,డిసెంబర్ 08 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌక్ చౌరస్తాలో బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో గుజరాత్ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీజేపీ గెలిచిన సందర్భంగా కార్యక్రమంలో పట్టణ ప్రదాన కార్యదర్శి సూగూరు రాము ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చడంజరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు,రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, కుమార స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాయన్న, విష్ణువర్దన్ రెడ్డి, డి.ప్రవీణ్, జిల్లా కోశాధికారి బాశెట్టి శ్రీను, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కుమార్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు కరీం, ఓం ప్రకాష్ చారి, జ్ఞానేశ్వర్, నందిమల్ల రవి, వెంకటేష్ నాయుడు, పెద్దమారు రాము, బాలయ్య, పరుశురాం, మన్యం, పికిలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

